సంపుటము I
సం. 3

16 జనవరి, 1995,
సోమవారము,
(శక సం. 1916,
పుష్యం - 26.)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | |
|---|---|---|
| | | పేజీ.నెం. |
| సంతాప ప్రతిపాదన: | .. | 65 |
| మాజీ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ మృతిపట్ల సంతాపము. | | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక సభాపతి | : | శ్రీ ఎన్. యతిరాజారావు |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్టెలాన్ |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(మొదటి సమావేశము : మూడవ రోజు)

సోమవారము, 16 జనవరి, 1995.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## CONDOLENCE MOTION

re: The demise of Sri Giani Zail Singh, former President of India.

Mr. Speaker:- Now, Hon'ble Chief Minister will move Condolence Motion.

Chief Minister (Sri N.T. Rama Rao):- Sir, I beg to move:

"That this House expresses its deep sense of sorrow over the sudden demise of Sri Giani Zail Singh, former President of India, an outstanding political Leader, a versatile cultured personality with great love for rural masses of India.

He took great efforts to protect and uphold the unity and Integrity of Democratic and Secular India. He dedicated himself throughout his life for the upliftment of poor and downtredden masses.

This House sends its Condolences to the bereaved family."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షులకు, సహచర గౌరవనీయులకు నా నమస్కారములు. మన జీవితములో ఎన్నో ఘటనలు జరుగుతూ ఉంటాయి. వాటిలో కొన్నింటిని మనం గుర్తు పెట్టుకొంటాము కొన్నిటిని అది ప్రాధాన్యముగా మనస్సు స్పందించేవిగా మన జీవితాంత కాలం అట్టిపెట్టుకొంటాము. అటువంటివి మధురస్మృతిగా మరచిపోలేని ఘట్టాలుగా మన జీవితంలో మన జీవనానికి పెనవేసుకొన్న అత్యంత ప్రియమైనవిగా మిగిలి పోతాయని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది ఆలోచించవలసి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

16 జనవరి, 1995. సంతాప ప్రతిపాదన: మాజీ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ మృతిపట్ల సంతాపము.

వచ్చినప్పుడు మాజీ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్ సింగ్‌గారి యొక్క ఆ స్పందన, ఆ సంస్కరణ కూడా అలాంటిదని నా భక్తి భావాన్ని వ్యక్తం చేస్తున్నాను. కేవలం వారు ఒక రాష్ట్రపతి గాను, లేకపోతే ఎన్నో బాధ్యతలు నిర్వహించినటువంటి, గత జీవిత చరిత్రలో, దేశ సేవ చేసినటువంటి మహానుభావునిగా వారిని నేను నా మనోఫలకం మీద ఉంచుకోలేను. ఒక మనిషిగా, ఒక వ్యక్తిగా ఒక మహనీయునిగా మానవ ధర్మానికి అంకితమైన ఒక జ్ఞానిగా నేను స్పందిస్తున్నాను. వారి పట్ల నాకు ఉన్న భక్తి భావాన్ని గౌరవ విధానాన్ని వారి పట్ల కలిగినటువంటి నా యొక్క వాత్సల్యతను వ్యక్తం చేస్తున్నానని సవినయంగా మనవి చేస్తున్నాను. గత చరిత్ర విషయం వారి జీవితంలో చూడాలి. ఆయన సామాన్య మానవుడు. కొంత మంది they are born with silver spoons in their mouth అంటారు. ఎంతమంది అదృష్టవంతులుగా పుడతారు. కాని ఆయన అలా కాదు. ఆయన సామాన్య మానవుడిగానే జన్మించారు. మానవుడిగా అంటే సమాజంలో ఒక తల్లి గర్భం నుంచి ఒక మానవ రూపధారిగా అతి సామాన్యమైన వారు ఏ విధంగా జన్మించారో వారి జీవిత చరిత్ర వల్ల తెలుస్తుంది. అతి సామాన్యమైన వ్యక్తిగా వెనుకబడిన వర్గాల, జాతుల యొక్క ప్రతినిధిగా ఒక సామాన్య మానవుడిగా జన్మించారు. తన యొక్క మంచి మనసు వల్ల, ధ్యేయం వల్ల, ధ్యాస వల్ల, అంకిత భావము వల్ల రాష్ట్రపతిగా ఎదగగల్గారు అని మనవిచేస్తున్నాను. మనం పది మందికి ఆదర్శంగా మెలగాలి. అలా మెలిగినవారే మన మనస్సులలో శాశ్వతంగా ముద్ర వేసుకొంటారు. పూజ్య బాపూజీని మనం ఎందుకు తలుస్తున్నాము. ఆయన అటువంటి మహనీయుడు కనుక దేశానికి తమ సర్వస్వం అర్పించి నిస్వార్థమైన విధానాలతో ఒక స్ఫూర్తి కలిగించిన విజ్ఞుడిగా, విజ్ఞానవేత్తగా ఉన్నారు కాబట్టి ఆయనను దేశపిత అన్నాము. అదే విధంగా కొంతమంది మహనీయులు ఉన్నారు. వివేకానందుడు, గౌతమబుద్ధుడు మొదలైనవారు ఉన్నారు. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి, ఇవి సామాన్య మానవుడు చెప్పుకొనే విషయాలు, మనకు పూర్తిగా అవగాహన కావలసిన విషయాలు, మన బుద్ధి సరిగా ఉండాలి. అవే మన ధ్యేయం కావాలి. ఆయనలో (శ్రీ జ్ఞాని జైల్ సింగ్‌లో) పరిపూర్ణుడైన మానవున్ని నేను చూడగలిగాను. అలాగే ఎంతో మంది మత ప్రవక్తలు ఉన్నారు. వారి వారి మతములో ఉండేవి వారు చెప్పుకోవచ్చు. వారిని మర్చిపోకుండా ఉన్నామంటే ఈ రోజున

> బ్రహ్మైవహమిదం జగత్సకలం చిన్మార్థ విస్తారితం, సర్వంచైత్ర అవిద్యయా త్రిగుణమాశేషం, మయా కల్పితం, ఇదం మస్య ద్రోఢామతిసగతరే నిత్యే ఫరే నిర్మలే ఛాండాలోస్తు సద్విజోస్తు, గురురిచ్చేషాం మనిషయా:

వాడు ఛండాలుడైనా సరే, సద్ బ్రాహ్మణుడైనా సరే, ఎవరికైతే విజ్ఞానము ఉంటుందో వారే నా గురువుతో సమానం అని నమస్కరించాడు ఆ రోజు శ్రీ శంకరాచార్యుడు. అది ఎవరు కాదనలేని సత్యం. మానవుడిలోని పరిపూర్ణతను చూడగల్గినప్పుడే ఆ మానవుని యొక్క ఔన్నత్యం చూడగల్గుతాము. ఆయనను ఆదర్శంగా తీసుకోగల్గుతాము అన్నది నా విశ్వాసము, నమ్మకము అని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ యొక్క భావంతో

సంతాప ప్రతిపాదన: మాజీ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ మృతిపట్ల సంతాపము. 16 జనవరి, 1995.

గౌరవించే వ్యక్తిగా నేను శ్రీ జ్ఞాని జైల్ సింగ్‌గారిని స్మరించకుండా ఉండలేకపోతున్నాను సవినయంగా మనవిచేస్తున్నాను. ఆయన మహనీయతను ఎన్ని విధాలుగా చెప్పాలో ఆశ్చర్యము కావడం లేదు. అతి సామాన్యుడిగా జన్మించి సంఘ సంస్కర్తగా రూపొంది పేదరికాన్ని అనుభవించి పేదరికంలో ఆనందాన్ని చవిచూడగలిగాడు, ఆయన కుక్కి మంచములో పడుకొని నీలాకాశంలోకి చూడగలిగాడు. ఆయన నన్ను స్వామీజీ అని ఆప్యాయతతో అనే వారు, ఆయనలో ఏ భావము కలిగిందో నాకు తెలియదు కాని ఆయన మనస్సులో ఎప్పుడు స్వామీ, స్వామీ అనే వారు. నవ్వుతూ నన్ను ఆహ్వానించే వారు. మాకు రాజకీయాలు లేవు. ఆయనను ప్రత్యేకంగా రాష్ట్రపతిగా గౌరవించలేదు, పరిపూర్ణుడైన మానవుడిగా ఆరాధించాను, ఆయనను పూజించాను. అదే విధంగా ఆయన కూడా ఒక ముఖ్యమంత్రి వచ్చారని, ఆయనతో మాట్లాడాలని కాక చిరునవ్వుతో ఆహ్వానించేవారు, రండి కూర్చోండి అనేవారు. మీరు కిలో బియ్యము రెండు రూపాయలకు ఇస్తున్నారు సంతోషంగా ఉంది అనే వారు. కొన్ని విషయాలలో అనుమానంగా ఉంది ఆలోచించండి అనెవారు. ఎప్పటికప్పుడు రాజకీయ విధానాలతో, సలహాలు ఇచ్చిన వ్యక్తిగా, జ్ఞానిగా నా జీవితాన్ని రూపకల్పన చేశారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆయన మానవత్వం చెప్పాలంటే 1984వ సంవత్సరం ఆగస్టు నెలలో ప్రజాస్వామ్యానికి జరిగిన విఘాతాన్ని మరువలేనని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆనాడు ఆయన రాష్ట్రపతిగా ఉన్నారు. 1984 ఆగస్టులో ఏమి జరిగిందో మీకందరకూ తెలుసు, ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అప్పుడు లెజిస్లేచర్‌లో మాకు మెజారిటీ ఉన్నప్పటికి మైనారిటీ అని ఎంతో ద్రోహము చేశారు. అప్పుడు ఆయన ఇది న్యాయం కాదు, ధర్మం కాదు మీరు ఆలోచించండి అని శ్రీమతి ఇందిరాగాంధీగారికి సలహా ఇచ్చారు. ఆయన సలహాని మేము ఎప్పుడు విస్మరించలేము. ఆ రోజు నాతో బాటు నా సహచరులు చాలామంది వచ్చారు. అందరికీ ఆయన సానుభూతి చూపించారు. మీరు వచ్చిన విషయం నాకు తెలుసు అని అన్నారు. మెజారిటీ ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగా కాదంటుంది కేంద్ర వ్యవస్థ, మీరు రాష్ట్రపతిగా దీని విషయంలో బాధ్యత వహించాలని చెప్పినప్పుడు మాకు తెలుసు ఇదంతా అని మౌనంగా విన్నారు. ఆ మౌనంలో ఎంత గంభీరం ఉందో ఆయన పోయినప్పటికి కూడా ఆయన రూపు నా మెదడులో మెదులు తోందని సవినయంగా మనవిచేస్తున్నాను. శాంతి కాముకుడిగా ఏ విధంగా ఉరట కల్పించారో మాకు తెలుసు, మమ్మల్నందరినీ కూర్చోపెట్టి మీరు వచ్చిన విషయాన్ని మాకు తెలుసు మీకు అన్యాయం జరిగిందని తెలుసు, మీకు న్యాయం జరుగుతుంది వెళ్ళండి అని ఆయన పంపించిన విషయం మేము ఎప్పుడూ మరచిపోలేము. నేను నా జీవితాంత కాలం మరచిపోలేనని సవినయంగా మనవిచేస్తున్నాను. ఎందరో రాష్ట్రపతులు వుండవచ్చు. ఇకముందు రావచ్చు. కానీ ఒకరికి అన్యాయం జరిగింది. ఒక రాష్ట్రంలో ఒక ప్రభుత్వానికి అన్యాయం జరిగింది అంటే మరి కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి నేను వున్నాను, న్యాయం చెపుతానని, ధర్మంతో విశ్వాసంతో, నమ్మకంతో నిలబడే వ్యక్తులు ఎంత మంది వుంటారో నేను చెప్పలేను. ఇక ముందు కూడా వుంటారో లేదో నేను చెప్పలేను. కానీ వారి జీవితం అందరికీ కూడా ఆదర్శప్రాయమని నేను భావిస్తున్నాను. ఆయన జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డారు, ఎన్నో అనుభవించారు. కానీ దురదృష్టం ఆఖరు సమయంలో వారు ప్రమాదానికి గురి కావడం, దుర్మరణం చెందడం జరిగింది.

దుర్మరణమని అనను. అలాని నా నోటితో నేను అనను. నేను నా మనసులో భగవంతునితో ఆయన ఐక్యం అయ్యారని విశ్వసిస్తున్నాను. ఇంతవరకే ఆయన జీవితం ఈ లోకంలో వుంది. ఆయనను భగవంతుడు రప్పించుకున్నారు. ఆయనపై నాకా విశ్వాసం, భక్తి వున్నాయని మీకు చెపుతున్నాను. ఈనాటి సమాజంలో కావలసింది అదే. ఈనాడు ప్రజలు ఓట్లు సంపాదించుకుని గెలవడంకాదు. బ్రతకడం కాదు. న్యాయంతో, ధర్మంతో బ్రతుకుతూ సమాజంలో పేదవాడు కూడా వున్నాడని, వాడికి న్యాయం చేయగల్గామనేలా, సమాజపరమైన న్యాయం అందించగలిగేలా వుండాలి. అది చేయాలి. ఇలా చేసిన వారిని హర్షించగలిగేటువంటి జ్ఞాని వుండాలి. అటువంటి విధానాన్ని పూర్తిగా సమర్థించే విజ్ఞులు, రాజకీయవేత్తలు వుండాలి. అలా జ్ఞాని జైల్ సింగ్‌గారు వున్నారన్నది నిజం. ఈ సందర్భంగా నేను ఈ విషయం సవినయంగా మనవిచేస్తున్నాను. రాజకీయాలు వ్యాపారం కాదు. ఇది ప్రజల కొరకు చేసే సేవా ధర్మం అన్నది అందరూ గమనించాలి. దానికి జ్ఞాని జైల్ సింగ్‌గారి జీవితం తార్కాణం. ఆయన రాజకీయాల్లోకి రాక ముందు సామాన్య మానవుడు. ఆ విధంగా జ్ఞానిగా రూపొందారు. ఆ విధంగా ఆయన ఏమీ లేకుండా జ్ఞాని గానే మనందరి నుంచి దూరమయ్యారన్నది మన కళ్ల ముందున్న సత్యంగా మనమందరం గుర్తించాలి. ఆయన జీవితంలో సామాన్య మానవుడు సాధించలేని దానిని సాధించారు. అందరూ ఎన్నో సాధిస్తారు. డబ్బు సాధిస్తారు. పదవులు సాధిస్తారు. అయితే మనకు చివరకు మిగిలేది మానవ సేవ. మానవ సేవే ధ్యేయంగా రాజకీయాల్లో వున్నది ఆయననే మనం చూస్తున్నాము. అదే శాశ్వతంగా ప్రజా హృదయాలలో, సమాజంలో మిగిలి పోతుంది. చరిత్రలో మిగిలిపోతుంది. వారి జీవితం యిందుకు ఉదాహరణ అని ఈ సందర్భంగా నేను చెపుతున్నాను. వారి జీవితం నాకు పూర్తిగా స్ఫూర్తిని యిచ్చేటువంటి విధానం కావాలి. నేను నా దేశానికి, నా రాష్ట్రానికి, నా ప్రజలకు, పేద ప్రజలకు అంకితం కావాలి. అందుకే నా జీవితం వెచ్చించబడాలని, ఆయనను పరిపూర్ణంగా నా మనస్సులో పెట్టుకుని వుండేలా హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను. అలాంటి మహానుభావుడు పోవడం ముఖ్యంగా నాకు చాలా నష్టము. ఎందుకంటే వారికి నాకు మధ్య వున్న ఆత్మీయతఅలాంటిది. ఏ విషయమైనా సలహా కావలసి వచ్చినప్పుడు నేను సలహా అడగ డానికి, ఏ విధంగా చేయాలని అడగడానికి వెళ్లినప్పుడు ఆయన చక్కటి సలహాలనిచ్చేవాడు. అలాంటి విజ్ఞాని, మహాజ్ఞాని ఆయన. ఆయన లేకపోవడం నిజంగా నాకు పూర్తి నష్టం. దేశానికి ఏమి సంభవించినా తనకే ఏదో చిన్నతనం, మరి మంచితనం, గొప్పతనం వచ్చినట్లుగా భావించుకునే వారాయన. ఏ గౌరవం సంప్రాప్తించినా తనదే అనే బాధ్యతగా స్వీకరించేవారాయన నా దేశం అనుకునే వ్యక్తి మన కళ్ల ముందు లేకుండా పోవడం, వారు లేని లోటు నాకు ఎంతో ఎక్కువ. రాజకీయంగా లోటు, మన దేశ భవిష్యత్తుకు ఎంతో లోటు అని ఈ సందర్భంగా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. నాకు వారితో నున్న ఆత్మీయతను బట్టి, నన్ను వారు గౌరవించి, గుర్తించి నా నుండి ఏదో జరుగు తుందని ఆశించినటువంటి వ్యక్తి ఆయన. ఆయన లేని బాధ ఎవరూ తీర్చలేనిది. అది నా మనసులో వుంటూనే వుంటుంది. అలాంటి మహనీయుణ్ణి నేను యింతవరకూ వేరే ఎవరినీ చూడలేదు. యిక ముందు యిలాంటి మహనీయుడు వస్తాడేమో తెలియదు. కానీ నిజంగా

ఆయన జ్ఞాని, దైవత్వం కలిగిన మానవులలోని దేవతా మూర్తిలాంటి వారిని నేను పోగొట్టు కున్నాను. నాకు అవసరం వచ్చినప్పుడు వారి వద్దకు వెళ్లి వాడిని, వారిని ఏమి చేయ మంటారని, ఏమి ఉపదేశమిస్తారని అడిగేందుకు అవకాశం లేకుండాచేసి, లోటు మిగిల్చారన్న నా బాధను వ్యక్తం చేస్తున్నాను. నాకే యింత బాధగా వుంటే మరి వారి ప్రేమను చవిచూసిన వారి కుటుంబం వారి బాధను నేనర్థం చేసుకోగలను. వారి కుటుంబంతో కూడా నాకు పరిచయం వుంది. ఒకసారి నేను అక్కడికి వెళ్ళినప్పుడు స్వామీజీగారు వచ్చారంటూ వారికి నన్ను పరిచయం చేశారు. వారు నన్ను రామారావు అని ఎన్నడూ పిలువలేదు. స్వామీజీ అనేవారు. మరి వారి కుటుంబంవారు, వారు లేని లోటుకు ఎలా ఫీల్ అవుతారో నాకు తెలుసు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, ఆయన లేని లోటు భారత జాతికి, భారతదేశానికి, మన రాష్ట్రానికి ఎంతో వుందని చెపుతూ, అప్పుడిగా నా బాధను వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. జైహింద్.

శ్రీ డి. యస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ఈ దేశం ఎందరో మహానుభావులకు జన్మనిచ్చిన దేశం. అలాంటివారిలో జ్ఞాని జైల్‌సింగ్ ఒకరు. ఈ దేశానికి దాదాపు 30 సంవత్సరాలప్పైగా తమ సేవనందించారు. కాంగ్రెస్ పార్టీలో దాదాపు 30 సంవత్సరాలు కార్యకర్తగా, మంత్రిగా, కేంద్రమంత్రిగా, ఈ దేశానికి రాష్ట్రపతిగా ఎనలేని సేవ చేసిన వ్యక్తి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్. మరి ప్రమాదవశాత్తు ఆఖరిదశలో వారు తమ ప్రాణాలతో చాలాకాలం పోరాడి చివరకు దివంగతులయ్యారు. శోకతప్తులైన వారి కుటుంబానికి నేను మా కాంగ్రెసు పార్టీ తరఫున, నా తరఫున హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు, లౌకిక విధానానికి కట్టుబడి వుండే మహాయోధుడు, తమ జీవితాన్ని దేశానికే అంకితం చేసిన యోధుడు సమాజంలో అట్టడుగున వున్న పేద, బలహీనవర్గాల కోసం శ్రమించిన వాడు, భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడంలోనూ, కాపాడటంలోనూ జ్ఞాని జైల్‌సింగ్ తమ జీవితాన్ని గడిపారు. వారు మరణించడం పట్ల మన సభానాయకుడు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానమును నేను బల పరుస్తున్నాను. భారతీయ కమ్యూనిస్టు పార్టీ వైపు నుంచి బలపరుస్తున్నాము. వారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి నా సంతాపం తెలుపుతూ, ముగిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, మాజీ రాష్ట్రపతి, గౌరవనీయులు శ్రీ జ్ఞాని జైల్‌సింగ్‌గారి మృతిపట్ల సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తున్నది. జ్ఞాని జైల్‌సింగ్‌గారు అత్యంత పేద కుటుంబంలో పుట్టి ఎన్నో బాధలు పడి, కష్టపడి భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన వ్యక్తి. ఆనాటి స్వాతంత్ర్య సమరంలో వేర్పాటు విధాన ఉద్యమం సమైక్యత కోసం పోరాటం చేసిన వ్యక్తి ఆయన.

సర్దార్ జ్ఞాని జైల్‌సింగ్‌గారికి భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ తరఫున సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన జ్ఞాని జైల్ సింగ్ రాజకీయంగా ఎంతో ఎదిగి ప్రజాసేవ చేయడం జరిగింది. అంతేకాకుండా రాజకీయంగా అట్టడుగునుంచి ఉన్నత స్థాయికి ఎదిగి, భారత రాష్ట్రపతి పదవిని స్వీకరించి పరిపూర్ణ వ్యక్తిగా నిలిచారు. ఆయన రాజకీయంగాగాని, మరోరకంగా గాని ఎన్నడూ విమర్శకు గురికాకుండా జీవితం గడిపారు. అనుకోని పరిస్థితుల్లో దారుణమైన ప్రమాదానికి గురై మరణించారు. అది చాలా బాధకరమైన విషయం. జ్ఞాని జైల్‌సింగ్‌గారు రచనలు, పుస్తకాలూ ప్రజలకు యివ్వలేకపోయినా, భారత ప్రజలకు ఆయన జీవితమే ఒక మంచి పుస్తకం. అట్టడుగు ప్రజల గూర్చి ఆలోచించే వ్యక్తి ఆయన. ఈనాడాయన మనకు లేరు. ఒక రోడ్డు ప్రమాదంలో మనకు లేకుండా పోవడం జరిగింది. వారి అకాల మరణం పట్ల మా బి.జె.పి. తరఫున సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ):۔ جناب اسپیکر صاحب آج چیف منسٹر صاحب نے جو تعزیتی قرارداد پیش کی ہے۔ میں اور میری پارٹی اسکی تائید کرتی ہے۔ ذیل سنگھ صاحب کی اچانک موت سے ہندوستان ایک اچھے لیڈر سے محروم ہوگیا۔ بھارت نے ایسے بہت ہی کم سپوت پیدا کئے ہیں۔ وہ ایک غریب خاندان سے تعلق رکھتے تھے۔ وہ مائینارٹیز سے تعلق رکھتے تھے۔ وہ ایک پارٹی کے معمولی کاریہ کرتا کی حیثیت سے اپنی سیاسی زندگی شروع کئے تھے۔ وہ مختلف عہدوں پر فائض رہے۔ وہ سنٹرل ہوم منسٹر رہے۔ وہ ایک عظیم ہندوستان کے وزیر داخلہ بھی رہ چکے تھے۔ ہندوستان کے مائناریٹیز کے تحفظ کیلئے بہت ہی فراخدلی سے اقدام کرتے تھے۔ وہ سب باتیں ہمیں یاد آرہی ہیں۔ وہ اس ملک کے ایک عظیم عہدہ پر یعنی صدر جمہوریہ کی حیثیت سے اپنے خدمات انجام دیئے تھے۔ وہ ایک غریب انسان تھے وہ اپنے کوششوں اور کاوشوں سے ملک کے بڑے بڑے عہدوں پر فائض رہے۔ وہ آج نہیں ہیں لیکن ان کی یادیں ہمیشہ باقی رہیں گی۔ صدر جمہوریہ کے عہدہ پر رہ کر یہ بتلادیئے کہ غریب ہونے کے باوجود بھی سیاست میں آگے بڑھ سکتے ہیں۔ ان کے افراد خاندان کے غم میں میں اور میری پارٹی مجلس بچاؤ تحریک برابر کی شریک ہیں۔

8.50 ఉ. Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, I on my behalf and on behalf of my Party Majlis-E-Ittehadul Musleemin, hereby express my deep sense of grief on the sad and sudden demise of our former President, late Giani Zail Singh. he was born in a humble family and rose to the highest office of the world's largest democracy. His dedicated services to the common man in various capacities, will always be

remembered. He was an ardent partriot, a dauntless freedom fighter and an able administrator. He was also a great humanist, a sagacious statesman, a vigorous political activitist and a champion of weaker sections of the society.

Late Sri Gianiji first became a minister in 1949, in the Gopi Chand Bhargava Council of Ministers in Panjab. It took him the next 23 years to become the Chief Minister of this border state. He entered the national political arena in 1980 when he became the Union Home Minister. Two years later, he was President of India. I would like to pay him a rich tribute by offering an Urdu Couplet by no less than a renowed Urdu Poet Allamah Iqbal, since Gianiji was a great lover of Urdu and the poet.

Hazarown Saal Nargis Apni Bay Noori Pe Rooti Hai Badi
Mushkil Se Hota Hai Chaman Mein Deedawar Paida

Thankyou very much Sir.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, those of us, who were born in free India, with full citizens rights, and not a subject of any other country or feudal landlord, owe a moral duty to our freedom fighters, prominent among them was our late President Giani Zail Singh.

Sir, We all know that Gianiji had very humble beginning. He evinced interest in simple things like stiching clothes, ploughing fields and breaking stones. From a very humble beginning he rose dramatically to the highest office which our democratic country can offer, showing that every citizen has a right, an inherent right to that highest office.

Sir, we in the Telugu Desam Party have a special affection for Gianiji. When the powers that be at that point of time treated us worse than dirt, he came forward and treated us like human beings. When even railway trains got political

sicknesses, when Governors did not allow us even to enter their gates, despite the fact that we were legislators - peoples representatives he extended human courteries to us. He invited us to Rastrapathi Bhavan and looked after us like human beings, gave us a cup of tea and told us that justice will definitely be done in the democratic Indian Polity.

Sir, I had the personal experience of being the Minister in Waiting, when he was the President of our great country, and visited Visakhapatnam. I was a bit deffident as to how to talk to him, because we know he was a little weak in English and I am very very weak in Hindi. But the moment he got down from the aircraft and got into the car, he spoke to me in Hindi and I told him Sir, I can understand you. He also told that he can understand English. So, we hit of fairly well and I was able to communicate to him in English, while he was able to communicate to me in Hindi. He was a humane person. He was not a person who stood by protocol totally and completely. If there were small dereliction of duties in the interest and in the development of people, he used to understand it. I remember Sir, when the Eleru Water Problem was there, the Hon'ble Chief Minister had instructed me at that time to call on the then Union Minister Sri Natwar Singh. I got delayed there and missed out an official programme. Despite that when I apologised Gianiji, he told me Otho sub teek hai. Magar Aap kaha the".. Sir, this was exactly what he told me. Sir, when I explained him the problem, he understood it immediately and took no offence for the little dereliction of duty by not attending to an official function or coming late to an official function. He was humane person and people like me will remember him with affection and with deep and warm regards.

Thank you, Sir.

.00 శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, జ్ఞాని జైల్‌సింగ్‌గారు సామాన్య పేద కుటుంబములో పుట్టినా, ఎవరూ సాధించలేనిది ఏదీ లేదనే విధంగా చిన్న కార్యకర్తగా

ప్రారంభించి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర హోమ్ మినిష్టరుగా అనేక పదవులు అలంకరించారు. చిన్నప్పటి నుండి సంస్థానాధీశులకు గానీ, రాచరికానికి గాని వ్యతిరేకంగా వారు పోరాడారు. 1938లోనే ఫరీదు కోట మహారాజు సంస్థానాధీశుల రాజ్యాధి చట్టాన్ని సవాలు చేస్తూ ఐదు సంవత్సరాలు వారు జైలుకు వెళ్లారు. అంతే కాకుండా ఆయన ప్రెసిడెంటుగా వున్నప్పుడు స్వర్ణదేవాలయంలోకి సైనికులు ప్రవేశించి నప్పుడు వారెంతో కలత చెంది, వారి సెంటిమెంట్స్ దెబ్బతినడం కూడా జరిగింది. మన నాయకుడు రామారావుగారు అప్పుడు అది తప్పని కూడా చెప్పడం జరిగింది. దేశ సమగ్రతకు, సమైక్యతకు వారెంతో పాటుపడ్డారు. వారు సిక్కు కుటుంబములో పుట్టినప్పటికీ, సిక్కు మతాన్ని గౌరవించడమే కాకుండా, భగవద్గీత, రామాయణము, ఖురాను కూడా క్షుణ్ణంగా అధ్యయనము చేశారు. ఎన్నో పదవులు వారు అలంకరించి నప్పటికీ ఒక మామూలు వ్యక్తిగా నడుచుకొనేవారు. నాకు వారితో 15 సంవత్సరాలుగా పరిచయం వుంది. వారిని కలిసినప్పుడల్లా మీ నాయకుడు స్వామీజీ ఎలా వున్నారని తరచు అడిగేవారు. 1984 ఆగష్టులో క్రయిసిస్ వచ్చినప్పుడు, మా పార్టీ బలాన్ని చూపడానికి 167 మంది ఎం.ఎల్.ఏ.లతో ఢిల్లీ వెళ్లినప్పుడు మాకు వెంటనే ఎపాయింట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. జ్ఞాని జైల్‌సింగ్‌గారు మమ్ములను అభినందించడమే కాకుండా మాకు టీ, కాఫీ కూడా ఇచ్చి మమ్ములను ఆశీర్వదించారు. ఒక చిన్న తప్పు జరిగిందని, రామారావుగారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని దేశములో ఎవరూ మరువలేని విధంగా అప్పుడు ప్రధానమంత్రిగా వున్న శ్రీ.శ్రీ. ఇందిరాగాంధిగారిపై ప్రెజర్ చేసిన వ్యక్తి జ్ఞాని జైల్‌సింగ్‌గారు. మీకు న్యాయం జరుగుతుందని మమ్ములను ఆశీర్వదించారు కూడా. వారు హిందీ, ఉర్దూలో మంచి కవిత్వము చెప్పిన దిట్ట. వారు ప్రెసిడెంటుగా వున్నప్పటికీ కూడా మా నాయకుడు రామారావుగారు వారిని కలిసినప్పుడల్లా 'స్వామీజీ' అని సంబోధించేవారు. ఈ రోజు దేశము ఒక గొప్ప దేశ భక్తుడిని కోల్పోయింది. విధిని ఎవరూ తప్పించలేరు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, జ్ఞాని జైల్‌సింగ్‌గారు మరణించడం ఈ దేశానికి తీరని లోటు. జ్ఞాని జైల్‌సింగ్‌గారిని మనము గుర్తు చేసుకొన్నప్పుడల్లా వారి తెల్లటి వస్త్రాలు ధరించి, గులాబి పువ్వును కోటుకు తగిలించుకొని, ఎంతో హుందాగా, నిదానంగా నడుచుకుంటూ రావడం చూసి ఇప్పటికీ కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నది. వారు రాష్ట్రపతిగా వున్నప్పుడు నేను ప్రొటోకాల్ మినిష్టరుగా వుంటిని. ఎన్నోసారులు వారు హైదరాబాదుకు వచ్చినప్పుడు, నేను మినిష్టరుగా వారితో చాలా కార్యక్రమాలకు వెళ్లేదాన్ని. వారు హైదరాబాదుకు వచ్చినప్పుడల్లా, వారి కుటుంబ సభ్యులతో వచ్చే వారు. వారితో వారి కుమార్తెలు కూడా వచ్చేవారు. వారందరు కూడా డాక్టర్లే. వారి పేర్లు గురుదీప్‌కౌర్, మంజీతకోర్. వారు కూడా ఆప్యాయతతో మాట్లాడుతూ వుండేవారు. జ్ఞాని జైల్‌సింగ్‌గారు మమ్ములను అభినందించడమే కాకుండా, మీ ముఖ్యమంత్రిగారు ఎలా వున్నారు? ఏమి చేస్తున్నారు? అని ఎంతో ఆప్యాయతతో అడిగేవారు. ఇంత చిన్న వయస్సులో మిమ్ములను మంత్రిగా చేసిన మీ ముఖ్యమంత్రిగారు అభినందనీయులు అని

కూడా చాలాసార్లు అభినందించడం జరిగింది. 1984లో జరిగిన క్రయిసిస్‌లో ఏ విధంగా మాకు సహకారాన్ని వారు అందించారో మా నాయకులు రామారావుగారు ఇంతకు ముందే వివరించారు. మేము 167 మంది ఎం.ఎల్.ఏ.లు మిత్రపక్ష సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్ళినప్పుడు ఆ రోజు ట్రయిన్ లేట్‌గా సాయంత్రము 6 గంటలకు ఢిల్లీ చేరింది. వారిని కలియుటకు ముందు ఇచ్చిన ఎపాయింట్‌మెంట్ టైం అయిపోయినా, మరుసటి రోజు వారు తిరిగి మాకు ఎపాయింట్‌మెంట్ ఇచ్చారు. వారు అప్పుడు మాతో ఆప్యాయతతో మాట్లాడడమే కాకుండా, మీకు న్యాయం జరుగుతుందని చెప్పిన ఘనత వారికే దక్కిందని నేను సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అటువంటి ఆప్యాయత, అభిమానము వారికి వుండేది. డెమొక్రసీని గౌరవించేవారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత అందరిపై వుందని ఎప్పుడూ అనుకునే వారిలో వారు ప్రథములు. సెక్యులరిజాన్ని వారు బాగా గౌరవించేవారు. వారు ఇక్కడకు ఎప్పుడు వచ్చినా హిందూ దేవాలయాలకు, సిక్కు దేవాలయాలకు వెళ్ళేవారు. అంతేకాకుండా, వారు ఎన్నోసార్లు దర్గాకు కూడా వెళ్ళినప్పుడు నేను వారితో వెళ్ళాను. వారు యాక్సిడెంటుకు గురై మరణించినందుకు బాధపడుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, మీరు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, జ్ఞాని జైల్‌సింగ్‌గారి మరణంపట్ల సభా నాయకులు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. రాష్ట్రపతిగా వున్న జ్ఞాని జైల్‌సింగ్‌గారి గురించి నాకన్నా ముందు మాట్లాడిన గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవమంత్రులు, శాసనసభ్యులు వివరంగా చెప్పారు. జ్ఞాని జైల్ సింగ్‌గారు ఒక పేద కుటుంబములో జన్మించారు. వారు చనిపోయేనాటికి వారి వయస్సు 78 సంవత్సరాలు వుండె. వారు కాంగ్రెసు పార్టీలో పని చేస్తూ, ముఖ్యంగా మహాత్మా గాంధీ నాయకత్వములో దేశ స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని, ఎన్నోసార్లు జైలుకు పోయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. జ్ఞాని జైల్‌సింగ్‌గారు ముఖ్యమంత్రిగా, కేంద్ర హోం మినిస్టరుగా రాష్ట్రపతిగా ఈ దేశానికి, దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేశారు. ఇది మనమెవరము మరచిపోలేనిది. వారు మొట్టమొదటగా మన రాష్ట్రపతిగా పోటీ చేయాలను కొన్న రోజుల్లో దేశ ప్రధానిగా వున్న స్వర్గీయ ఇందిరాగాంధీగారు వెనుకబడిన తరగతుల నుండి రాష్ట్రపతిని చేయాలనే వుద్దేశముతో, ఆమె వారిని కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా నామినేట్ చేయడం జరిగింది. ఆ రోజు కూడా 1978 నుండి 1982 వరకు నేను ఎం.ఎల్.ఏ.గా వుంటిని. నాతోపాటు వేరే శాసనసభ్యులు కూడా వుండిరి. భవనం వెంకటరామిరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండిరి. వారం ఎప్పుడయితే రాష్ట్రపతిగా పోటీ చేస్తున్నారో, ఆ రోజుల్లో స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు కొత్తగా రాజకీయాల్లోకి రావడం, వారు ఏ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీగా వుండడం మొత్తం దేశమంతా వారిని రాష్ట్రపతిగా పెద్ద మెజారిటీతో ఎన్నుకోవలెనని అనుకోవడం జరిగింది. ఆ రోజుల్లో నేను భవనం వెంకట రామిరెడ్డిగారి క్యాబినెట్‌లో మంత్రిగా వుంటిని. నేను రాజశేఖరరెడ్డిగారు, సోదరుడు చంద్రబాబునాయుడుగారు, కె.ఇ. కృష్ణమూర్తిగారు మేమంతా కాంగ్రెస్ పార్టీలో మంత్రులుగా ఉంటిమి. అయితే ప్రత్యేకంగా మంత్రులైన మాతో మాట్లాడడం,

రాష్ట్రపతిగా పోటీ చేస్తున్నానని వారు, రాజీవగాంధీగారు మాకు చెప్పడం జరిగింది. వారు అత్యధిక మెజారిటీతో రాష్ట్రపతిగా గెలవడం జరిగింది. వారు వెనుకబడిన తరగతుల నుండి వచ్చిన వ్యక్తిగా దేశానికి అది పెద్ద స్థానాన్ని వారికి లభింపచేసినందుకు నేను ఇందిరా గాంధీగారిని అభినందిస్తున్నాను. మరి వారు హోం మినిష్టర్‌గా ఉన్నప్పుడు, మన జంట నగరాలలో మతకల్లోలాలు జరిగినప్పుడు వారు పాతపట్నంలోని ప్రజలకు ఎటువంటి గొడవలు రాకుండా వారికి పూర్తి ధైర్యం ఇస్తూ వారు తిరిగినప్పుడు వారి వెంబడి మేము కూడా ఉన్నాము. జ్ఞాని జయిల్‌సింగ్‌గారికి సిద్ధాంతాలు అన్నా, స్వామీజీలు అన్నా, కాషాయవస్త్రాలు వేసుకున్న వారన్నా ఎనలేని గౌరవం. రాజమండ్రిలో రామలింగేశ్వర సిద్ధాంతిగారు ఉంటే వారు రాష్ట్రపతి అయిన తరువాత ప్రత్యేకంగా వారి దగ్గరకు వెళ్లి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. నేను రాష్ట్రపతి భవనకు ఎన్నోసార్లు వెళ్లినప్పుడు అక్కడ కాషాయ వస్త్రాలు వేసుకున్న వారు, స్వాములు, స్వామీజీలు వచ్చినప్పుడు వారిని ఎంతో గౌరవంగా చూసేవారని మనవిచేస్తున్నాను. 1984, నవంబరు 29న వారు బులెట్ ప్రూఫ్ కారులో ఉన్నప్పుడు ప్రమాదానికి గురయి హాస్పిటల్‌లో అడ్మిట్ అయి సుమారు 27 రోజులు వారు మృత్యువుతో పోరాటం జరిపి చివరకు డిశంబరు 25న ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మరి వారి కారుకి యాక్సిడెంట్ జరిగినప్పుడు చాలామందికి ఆ యాక్సిడెంట్‌లో తీవ్రవాదుల హస్తం ఏదయినా ఉందేమోనన్న అనుమానం వచ్చినప్పుడు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఒక ఉన్నతాధికారితో కమిటీ వేసి మరి దాని పైన ఎంక్వయిరీ చేసిన తరువాత ట్రక్ డ్రైవర్‌కి, ట్రక్ ఓనర్‌కి ఎటువంటి సంబంధము లేదని తెలియజేయడం జరిగిందన్నది మనవిచేస్తున్నాను. అంటే వారికి అందరితో మంచి సంబంధాలు ఉండేవి. వారికి బీద ప్రజలపైన ఎంతో ప్రేమ. అటువంటి వ్యక్తి రాష్ట్రపతిగా ఉండి ఈ దేశానికి ఎనలేని సేవలు చేసిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం మనందరికి బాధాకరంగా ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి అని మీ దృష్టికి తీసుకువస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గొప్ప జాతీయవాది, ప్రజాస్వామ్యవాది, మానవతావాది అయినటువంటి జ్ఞాని జైల్‌సింగ్‌గారి మరణం ఎంతో బాధాకరమైనది. ఈ దేశానికి ఒక రాజకీయవాది, సామ్యవాద సిద్ధాంతాలలో ప్రజలను ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి మరణించడం పట్ల ఇప్పుడు మాట్లాడిన అనేకమంది, అలాగే సభా నాయకుడు చెప్పిన దానిని పూర్తిగా బలపరుస్తున్నాను. జ్ఞాని జైల్‌సింగ్‌గారి సందేశాన్ని ఈ దేశములో జాతీయ సమైక్యతకు, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం సామ్యవాదాన్ని, లౌకికవాదాన్ని అన్ని రాజకీయ పార్టీలు బలపరచడం జరిగింది. వారి సందేశం ఒక స్ఫూర్తిగా ఉండాలని కోరుతూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్‌గారి మరణం పట్ల సభా నాయకులు రామారావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని,

సంతాప ప్రతిపాదన: మాజీ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ మృతిపట్ల సంతాపము.

తీర్మానాన్ని సంపూర్ణముగా బలపరుస్తున్నాను. ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు. పాటియాలా స్టేట్‌లో జన్మించిన ఈయన బలహీనవర్గాలను సమీకరించి సంస్థానాధీశులకు వ్యతిరేకముగా అనేక పోరాటాలు చేసి అల్టిమేట్‌గా సంస్థానాల విలీనానికి తోడ్పడిన దేశభక్తుడు. అలాగనే పంజాబ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడములో ప్రముఖ పాత్ర వహించారు. రాష్ట్రపతిగా ఉండగా ఒక ఛాలెంజ్ తీసుకోవలసి వచ్చింది. మన రాష్ట్రములో అత్యధిక మెజారిటీ ఉన్న ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఆనాడు తెలుగుదేశంలో ఉన్నటువంటి భాస్కరరావుగారు తిరుగుబాటు చేసి వెన్నుపోటు రాజకీయాలు ప్రవేశపెట్టి ఆయన అధికారాన్ని చేపట్టడం జరిగింది. ఆ రోజు తెలుగుదేశం పార్టీకు అగ్రిమెంట్ లేకపోయినా వారు మాతో పోటీ పడి కొన్ని సీట్లు గెలిచినప్పుడు కూడా వారిని సంపూర్ణముగా బలపరచి మన రాష్ట్రములోనే కాకుండా యావత్ దేశములో ప్రజాస్వామ్య పోరాటాలు చేసి గొప్ప ప్రజా ఉద్యమాన్ని తీసుకువచ్చి ఆఖరుకు రామారావుగారిని తిరిగి ముఖ్యమంత్రిగా అధిష్ఠింపచేసిన మహా ఉద్యమానికి ఆ రోజు జ్ఞాని జైల్‌సింగ్‌గారు ప్రధాని ఇందిరాగాంధీగారికి సలహా చెప్పడం జరిగింది. మెజారిటీని రద్దు చేసే అధికారం ఎవరికీ లేదు అని ఆ రోజు రాష్ట్రపతిగా ఉన్న జ్ఞాని జైల్‌సింగ్‌గారు అప్పటి గవర్నర్ అయిన రామలాల్‌గారి స్థానములో శర్మగారిని ఏర్పాటు చేయడములో వారి యొక్క రాజకీయ చతురత, ప్రజాస్వామిక లక్షణాల యెడల వారి యొక్క ఆతురతను తెలియ పరుస్తోందని మీకు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా జ్ఞాని జైల్‌సింగ్‌గారు పేదవర్గం - కార్పెంటర్ కుటుంబములో పుట్టి, వెనుకబడిన తరగతుల వారికి, అణగారిన వర్గాలకు సమాజములో సముచిత స్థానం కావాలని యావత్ భారతదేశములో ఆయన వారిని నాయకత్వం వహించి ప్రజాస్వామ్య ఉద్యమాలకు సపోర్టు చేయడం ఎప్పుడు ఉంటూనే ఉండేది. ఆయన రాష్ట్రపతి అయిన తరువాత వెనుకబడిన తరగతుల వారు ఏ స్థానములో ఉన్నా వారు పై తరగతుల వారికి పరిపాలనా దక్షతలో కాని విజ్ఞానములో కాని, సంస్కృతిలో కాని వెనుకబడరని, వారు దేశాన్ని పరిపాలన చేయగలరని రుజువుచేసినటువంటి ప్రజ్ఞకలవారని మనవిచేస్తున్నాను. మా పార్టీ నాయకులు విఠల్‌రెడ్డిగారు చెప్పిన మాటల తోటి, ప్రధానంగా ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సభా నాయకులు ఎన్.టి. రామారావుగారు చేసిన ఉపన్యాసాన్ని బలపరుస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Basheeruddin Babukhan:- Speaker Sir, Late Giani Zail Singh is reported to have been raised in a family of carpentors and through diligent hard work and life of application, through a 50 years of political career ultimately rose to the august office of the President of India. Although a man in his humble beginnings could understand what life was in every face of life, he saw the difficulties of man in his life and tried to ease the sorrows and hardships of fellow men. Even

as the President of India, he was very active and he was highly politically minded. Though, he was very close to the Gandhi family, he came very close to dismissing the Rajiv Gandhi Government. As the President and head of the state and in the discharge of his constitutional responsibilities he never wavered. He saw in his own perception that there were so many acts of commission and omission in the days of Rajiv Gandhi Government which he did not agree with and he thought it was his duty to advise the Government against what he perceived to be wrong or not in the interest of the nation. His secularism was upheld and was brought to the test on two occasions. One was after the inconceived 'Operation Blue Star' when the Akhal Taqt, the Sikh religion was bombed and laid in shambles. It was the next day that Gianiji visited the holy temple and he cried bitterly. Again, it was after the death and assasination of Smt. Indira Gandhi when hundreds of sikhs in the President's own back yard have been slaughtered and great perpetration was being done. It was Giani Zail Singh again as the constitutional head of the state and a great politician and a secular man he upheld and stood by his constitutional duties rather than succumb to the occasion or the weakness that any man would feel on occasion such as these. Giani Zail Singh was a man of great simplicity of demeanour. He had a great talent to laughter himself and would turn any weak moment on himself and would turn to poetryin Urdu or in Hindi and save the situation. He was of course, very fond of Urdu poetry and very often that he took records to quoting in the Urdu language. As the devoted Sikh, it was he who brought back the weapons of X Guru Govind Singh and the weapons of Maharaja Ranjit Singh from Britain back to this country. I, on my own behalf and on behalf of the House support the resolution of condolences moved by the Leader of the House, Hon'ble Chief Minister Mr. N.T. Rama Rao and myself pay my condolences to the bereaved family.

శ్రీ ఎన్. భాషపరెడ్డి (నల్లైకల్):- అధ్యక్షా, జైల్‌సింగ్‌గారి మరణంపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ సభానాయకుడు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. 1984 సంక్షోభం సందర్భంలో సభా నాయకుడితో పాటు జైల్‌సింగ్‌ను సందర్శించిన వారిలో మేము కూడా ఉన్నాం కనుక ఆనాడు వారు చూపించిన ఆప్యాయతను గుర్తు చేసుకోవడమనేది తప్పనిసరి అనిపిస్తోంది. ఎందుకంటే వారు ఒక సామాన్య కుటుంబంనుంచి వచ్చి అత్యున్నతమైన పదవికి ఎదిగినప్పటికీ నిగర్వీగా ఉంటూ తాను రాష్ట్రపతిగా ఉండి కేబినెట్ నిర్ణయానికి బద్ధుడై ప్రభుత్వాన్ని రద్దు చేసాడే తప్ప అందుకు మానసికంగా బాధపడుతున్న విషయాన్ని మాముందు వ్యక్తం చేశాడు. తాను రాజ్యాంగానికి బద్ధుడననే పద్ధతిలో ఆయన మాట్లాడారు. మీరు మెజారిటీని నిరూపించుకోండి. రాజ్యాంగరీత్యా నేను చర్య తీసుకోనేది కాదు, కాని నేను ఒప్పించడానికి ప్రయత్నంచేస్తాననే పద్ధతిలో వారు ఆనాడు మాట్లాడారు. మేము ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఉదయం చేరవలసిన రైలు సాయంత్రానికి చేరుకొన్నా కూడా మరునాడు ఉదయమే మేము అడిగిందే తడవుగా ఇంటర్వ్యూ ఇవ్వడం వారి దాక్షిణ్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అంతేకాదు, మరో సందర్భంలో పోస్టల్ బిల్లై ప్రతిపక్ష సభ్యులు చెప్పింది విని దానిని తిప్పి పంపిన ఉదాహరణ కూడా ఉంది. ఆయన ఒక మంచి లౌకికవాదిగా ఉండి 'ఆపరేషన్ బ్లూ స్టార్' జరిగినప్పుడు తనకు మానసికంగా బాధ కలిగినా భరించి రాజ్యాంగానికి బద్ధుడై ఉన్నాడు. అనేక సందర్భాలలో కూడా అన్ని మతాలను సమానంగా గౌరవించిన వ్యక్తిగా నిరూపించుకొన్నారు. అలాంటి వ్యక్తి ఆకస్మాత్తుగా మరణించడం దేశానికి తీవ్రమైన నష్టమని భావిస్తున్నవారిలో మా పార్టీకూడా ఒకటిని మనవిచేస్తున్నాను. ఆయన ఆనందపూర్ సాహెబ్‌కు వెళ్ళివస్తూ యాక్సిడెంట్‌కు గురై అదే ఆయనను చివరిదాకా తీసుకుపోయిన ఘటనగా మారింది. ఆయన దేశానికి ఒక మంచి సలహాదారుగా కూడా ఉపయోగపడేవారు. స్వాతంత్ర్య సమర యోధుడైన ఆయన ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా అపార అనుభవం గడించారు, ఆయన అనుభవం దేశానికి మరింత కాలం ఉపయోగించే అవకాశం ఉండివుండవలసిందని భావిస్తూ వారి కుటుంబానికి తీవ్రమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి మరణం పట్ల తీవ్ర విచారాన్ని ప్రకటిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకులం):- అధ్యక్షా, జైల్‌సింగ్ మృతిపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ సభానాయకుడు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. ఈ రోజు ఎందరో పెద్దలు జైల్‌సింగ్‌గారి గురించి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో కొన్ని నైతిక ధర్మాలు ఉంటాయి. అలాంటి నైతిక ధర్మాలకు రక్షకుడిగా ఆయన అనేక సందర్భాలలో పనిచేసే విధానం చూసినప్పుడు ప్రజాస్వామ్య మనుగడకు అలాంటి వ్యక్తులు ఎంతైనా అవసరమని మనకు అనిపిస్తుంది. ప్రధానంగా ఆనాడు మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన సందర్భంలో ఆయన రాష్ట్రపతిగా ఉండి నిర్వహించిన పాత్ర చూసినట్లయితే ప్రజాస్వామ్య మనుగడకు అలాంటి వ్యక్తుల అవసరం ఎంతైనా ఉందని నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్రజాస్వామ్యంలో ఎంత పేద కుటుంబంలో పుట్టినప్పటికీ కూడా అత్యున్నతమైన స్థానాన్ని పొందడానికి అవకాశం వుంటుందని అటువంటి పరిపూర్ణమైన ప్రజాస్వామ్యాన్ని గతంలో అనేక సందర్భాలలో

తెలుసుకున్నాము. ఆనాడు అబ్రహాం లింకన్ ఒక కట్టెలు కొట్టే కుటుంబం నుంచి వచ్చేసి ఆయన అమెరికా అధ్యక్షులు అయ్యారనుకున్నప్పుడు ప్రజాస్వామ్యంలో అతి చిన్న వ్యక్తి అయినా చాలా పెద్ద స్థానాన్ని పొందవచ్చు. మన ప్రజాస్వామ్యంలో మనకున్న నమ్మకంతో మన వారంతా కలిసి ఒక పరిపూర్ణమైన విశ్వాసంతో అతి పేదతనంలో ఉన్న వ్యక్తిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళారని గమనించాలి. మన దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా నమ్మకము వున్నది. ప్రజానీకానికి ఆ విధమైన విధానం మీద, రూప కల్పన మీద విశ్వాసం వుంది అన్న విషయం యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆయన తత్వవేత్త - ఆయన సెక్యూలరిటి గురించి కూడా నాకంటే ముందు అనేకమంది తెలియచేయడం జరిగింది. సెక్యులర్ విషయంలో 'ఆపరేషన్ బ్లూస్టార్' విషయంలో కూడా ఆయన స్పందించిన విషయం తెలిసిందే. రాజ్యాంగంప్రకారం ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, అదేవిధంగా అనేక విధానాలను పరిపూర్ణ అవగాహన చేసుకుని యీ దేశంలో ఆ విధానాన్ని స్పంధనా భావంతో చేయాలని ప్రయత్నం చేసిన వ్యక్తి. కాబట్టి, అటువంటి విధానాన్ని ఒక స్ఫూర్తిగా మనం గుర్తించుకోవలసిన అవసరం వున్నదని నేను యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. యీ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ యాజ్ వెల్‌నోన్ యాజ్ 'జ్ఞానీజీ', వారి మరణంపట్ల, తీవ్రమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను. జ్ఞానీజీ ఎంతో విజ్ఞతతో రాష్ట్రపతిగా పనిచేశారు. ప్రత్యేకంగా ఆపరేషన్ బ్లూస్టార్ విషయంలో గాని, అదేవిధంగా ఇందిరాగాంధీ చనిపోయినప్పుడు ఆ రోజున అల్లకల్లోలం జరుగుతున్నప్పుడు గాని ఎంతో నిబ్బరంతో రాజీవ్‌గాంధీని ప్రైమ్ మినిష్టరుగా చేసి యీ దేశానికి శాంతిభద్రతలు కాపాడడానికి దోహదపడ్డారు. అదేవిధంగా, ప్రత్యేకంగా వారు పంజాబులో శాంతిభద్రతలు కాపాడడానికి టెర్రరిస్టు ఎక్టివిటీస్ కంట్రోల్ చేయడానికి ఎక్కువగా కృషి చేసి మన దేశ సమగ్రతను, జాతీయతకు ఎంతో కృషి చేశారు. వారి మరణం పట్ల వారి కుటుంబసభ్యులందరికి కూడా తీవ్రసంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను. అదే విధంగా, ఆయన ఎప్పుడు కూడా పోస్టు ఇండిపెండెన్సు జనరేషన్ వారందరికి కూడా ఒక స్ఫూర్తిగా మిగిలిపోవాలనిచెప్పి నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Sri R. Gandhi (Vepangiri):- Respected Speaker Sir, Sir Giani Zail Singhjee unexpectedly met with an accident and died, which is a great loss to India. He belonged to backward class and came from the poor family. He entered into politics at the young age and served the Nation in the capacity of an M.P., Home Minister, Chief Minister and lastly the President of India. He upheld the principles of democracy and had discharged his duty without fear or favour according to the

Constitution of India, irrespective of the political parties. I have nothing more to add because the Chief Minister Sri N.T. Rama Rao, Ministers and Opposition Leaders have already spoken exhaustively about the good nature and merits of Sri Giani Zail Singh.

At the end, on behalf of the Tamilians in India, I extend my hearty condolences to the members of the bereaved family. I thank the Hon'ble Speaker for having given me the opportunity to speak.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- సభానాయకులు, గౌరవనీయులైన శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీ జ్ఞాని జైల్‌సింగ్‌గారు మన దేశానికి లౌకికత్వానికి ప్రతీకగా వున్నారని నేను భావిస్తున్నాను. మంచితనం, నిరాడంబరతతో మహో ఉన్నతమైన వ్యక్తి జ్ఞాని జైల్ సింగ్‌గారు. వారిని నేను విజయవాడ నగర డిప్యూటీ మేయర్‌గా వున్న సమయంలో పౌర సన్మానం చేసే మహద్భాగ్యం మాకు కలిగింది. అతి సున్నితమైన మనస్తత్వం కలిగినటువంటివారు. వారు మరొక సందర్భంలో విజయవాడ నగరానికి వచ్చిన సందర్భంలో ఒక సామాన్య కార్యకర్తను నాలాంటివారిని కూడా గుర్తుపెట్టుకుని కలెక్టరు ద్వారా పిలిపించుకున్నారంటే, భారతదేశంలో వున్న కోటానుకోట్ల ప్రజల్లో సాధారణ వ్యక్తులను గుర్తించుకునే మనస్తత్వం వారికి వున్నదని అభిప్రాయపడుతున్నాను. వారి యొక్క ఆశయాలలో భారతదేశ సమైక్యత ఒకటి. సమైక్యత కోసం వారు నిలబడ్డారు. ఆ సమైక్యత సాధించడానికి మనమందరం కూడా ముందుకు సాగవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. సంతాప తీర్మానం సందర్భంలో కరెంటు పోయింది. ఒక మిత్రుడు నూతన ప్రభుత్వం - నూతన కోత అని అన్నారు. మరొక మిత్రుడు గత ప్రభుత్వంలోనూ అనేకసార్లు జరిగాయని చెప్పారు. నేను అవి ఏమీ సరైనవిగా అనుకోవడం లేదు. సంతాపానికి సూచకంగా 'డార్క్‌నెస్' అంటారు - సందర్భోచితంగా యీనాడు యీ సంతాపతీర్మానం సందర్భంగా అటువంటి చీకటి అనుకోకుండా వచ్చిందని నేను అభిప్రాయపడుతున్నాను. శ్రీ జైల్‌సింగ్‌గారి మరణం పట్ల నేను హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ అవకాశం యిచ్చిన గౌరవనీయులైన స్పీకరుగారికి నమస్కారములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, గౌరవనీయులైన సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాపతీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మానవులు రెండు రకాలుగా వుంటారు. ఒకటి, జీవించి మరణించేవారు, మరణించి జీవించేవారు రెండోరకము' అని పెద్దలు చెప్పేవారు. దానికి అనుగుణంగా

మరణించి కూడా జీవించి వున్న మహాత్ముడు శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్‌గారు. వారు ముఖ్యంగా ప్రజల సాధకబాధకాలను అర్థం చేసుకుని, వ్యవసాయాభివృద్ధి కోసం, గ్రామాభివృద్ధి కోసం కృషి చేశారు. వారి మరణం తీరని లోటు అని భావిస్తూ దేశ సమగ్రత, సమైక్యత, వారి ఆశయాల కోసం మనం వెనుకంజ వేయరాదు. వారు మతం, కులం అనే బేధం లేకుండా, దేశ సమైక్యత కోసం అహర్నిషలు పాటుపడ్డారు. వారి పదవీ కాలంలో ఇతర పెద్దలతో విబేధాలు వచ్చినా కూడా అకుంఠితమైన దీక్షతో విష్ప్రష్టం చేసి ప్రజాస్వామ్యాన్ని వారు నిలబెట్టారు. వారి మృతి పేద ప్రజానీకానికి తీరని లోటు. వారి ఆత్మకుశాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రనాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, అతీ సామాన్యమైన వెనుకబడిన కుటుంబం నుంచి చిన్న చిన్న పనులు కట్టెలు కొట్టడం గానీ, రాళ్ళు కొట్టడం గాని అటువంటి కార్యక్రమాలు నుంచి ప్రజాస్వామ్య దేశాలలో పెద్ద దేశం అయిన భారత దేశానికి రాష్ట్రపతి పదవి అలంకరించిన అమరజీవి శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్. వారితో, ఆ రోజు 1984 ఆగస్టు సంక్షోభంతో ఆయనతో కలిసే భాగ్యం కలిగింది. ప్రపంచ దేశాలే విభ్రాంతి చెందేటప్పుడు, మెజారిటీ ప్రభుత్వాన్ని కూలదోసి, మైనారిటీ పాలన చేస్తున్నప్పుడు, ఏం చేస్తారో అని ప్రపంచ దేశాలు విభ్రాంతి చెందిన సమయంలో, న్యాయాన్ని, ధర్మాని కాపాడిన వ్యక్తిగా మా నాయకునికి, మా తెలుగుదేశం పార్టీకి ఆయన అభిమాని. అనేకమైన స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొని, ఎన్నో పార్టీ పదవులను అధిరోహించి, ముఖ్య మంత్రిగా, హోం మంత్రిగా చాలా పదవులను నిర్వహించిన మహా వ్యక్తి ఆయన. అటువంటి మహా వ్యక్తి ఈనాడు మనకు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. మా నాయకులు, శాసనసభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– అరు దశాబ్దాల సుదీర్ఘ ప్రజా జీవితం కలిగిన శ్రీ జ్ఞానీ జైల్ సింగ్ ఫరీద్‌కోట్ జిల్లాలోని మారుమూల గ్రామమైన సంధావన్‌లో 1916 మే న జన్మించారు సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన శ్రీ జైల్‌సింగ్ బాల్యం నుంచి ప్రజాసమస్యల పట్ల సునిశితమైన అవగాహనను పెంపొందించుకున్నారు. ఫరీద్‌కోట్ సంస్థాన స్వాతంత్ర్య ప్రజా పోరాటానికి నాయకత్వం వహించి జైలు శిక్ష అనుభవించారు. 1946లో జైలు నుంచి విడుదలయిన తరువాత ఆయన తన పోరాటాన్ని కొనసాగించారు. పంజాబ్ రాష్ట్ర ప్రజలు రెవెన్యూ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన బహుముఖ సేవలను అందించారు. వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతుల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. 1972లో ఆయన పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే హరిత విప్లవం అంకురించి వికసించింది. కేంద్ర హోంమంత్రిగా ఆయన తన విధులను ఆదర్శప్రాయంగా నిర్వహించారు. 1982, జూలై 25న ఆయన రాష్ట్రపతి పదవికి ఎన్నికయినారు. రాష్ట్రపతిగా ఆయన దేశ ప్రజలకు మరువలేని సేవలందించారు. సిక్కు మత సిద్ధాంతాలలో లోతైన

అవగాహనను కలిగి వున్న జ్ఞానీజీ లౌకిక భావాల పెంపుదలకు ఎనలేని కృషి చేశారు. పరమత సహనం, శాంతి, సౌభ్రాతృత్వము, అరమరికలు లేని నిరాడంబర జీవన శ్లైలి జ్ఞానీజీ జీవితానికి ప్రతిబింబాలు. శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ డిసెంబరు 25, 1994వ తేదీన మరణించారు. వీరి వయస్సు 87 సంవత్సరాలు. ఆయన స్మృతులను గుర్తు చేసు కుంటున్న ఈ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ, వారి మనశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్:- సభ రేపు అనగా 17వ తేదీ ఉదయం గం. 8.30 వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 17.1.95 ఉదయం గం. 8.30 లకు సమావేశమగుటకు గాను ఉదయం గం. 9.40 నిమిషములకు వాయిదా పడినది.)